పోలీసు వ్యవస్థలో డిజిటలైజేషన్ చాలా కీలకం : ఎస్పీ తుహిన్ సిన్హా

విశాలాంధ్ర బ్యూరో-అనకాపల్లి: పోలీసు వ్యవస్థలో డిజిటలైజేషన్ చాలా కీలకమని ఎస్పీ తుహిన్ సిన్హా అన్నారు.జిల్లాలో క్రైమ్ అండ్ క్రిమినల్ ట్రాకింగ్ నెట్‌వర్క్ & సిస్టమ్ కార్యకలాపాలను మరింత బలోపేతం చేయడం లక్ష్యంగా పోలీసు సిబ్బందికి ప్రత్యేక శిక్షణ శిబిరాన్ని బుధవారం పట్టణంలో రోటరీ క్లబ్ నందు ఏర్పాటు చేశారు. ఈ శిక్షణ శిబిరంలో ఎస్పీ మాట్లాడుతూ. సకాలంలో, ఖచ్చితంగా క్రైమ్ అండ్ క్రిమినల్ ట్రాకింగ్ నెట్‌వర్క్, సిస్టమ్ అప్‌డేషన్ చేయడం మాత్రమే కాదు, ఇది కేసుల వేగవంతమైన అన్వేషణకు, నేరస్తుల గుర్తింపుకు, రాష్ట్రవ్యాప్తంగా సమగ్ర డేటా సమన్వయానికి కూడా దోహదపడుతుందన్నారు. ప్రతి పోలీస్ స్టేషన్‌లో పెండింగ్ లేకుండా అన్ని వివరాలను అప్డేట్ చేయాలి" అని సూచించారు. శిక్షణ శిబిరంలో క్రైమ్ అండ్ క్రిమినల్ ట్రాకింగ్ నెట్‌వర్క్ & సిస్టమ్ ఆపరేటర్లు, స్టేషన్ రైటర్లు, టెక్నికల్ సిబ్బంది పాల్గొన్నారు. శిక్షణా శిబిరంలో అదనపు ఎస్పీ ఎల్.మోహన రావు, డి.సి.ఆర్.బి సిఐ ఎస్.లక్ష్మి మూర్తి, ఎస్సైలు ప్రసాద్, సురేష్ బాబు, శిరీష పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విద్య, వైద్యం ప్రైవేటీకరణ-వ్యాపారం చేయడం మానుకోవాలి

సిపిఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య

విశాలాంధ్ర-అనకాపల్లి: విద్యా వైద్యం ప్రైవేటీకరణ, వ్యాపారం చేయడం వంటి ఆలోచన మానుకోవాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య ప్రభుత్వానికి హితవు పలికారు. అనకాపల్లి జిల్లా పార్టీ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన జిల్లా సమితి సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఈశ్వరయ్య మాట్లాడుతూ. కేంద్రంలో మోడీ కార్పొరేట్లకు ఊడిగం చేస్తుంటే రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు మోడీ కి వంత పాడుతున్నారని దుయ్యబట్టారు. ఉమ్మడి విశాఖపట్నం జిల్లాలో వేలాది ఎకరాల భూములు కార్పొరేట్లకు అతి తక్కువ రేటుకు కట్టబెడుతున్నారని, 32 మంది విద్యార్థుల బలిదానంతో సాధించుకున్న విశాఖపట్నం స్టీల్‌ప్లాంట్ ను ప్రైవేటీకరణ చేసే ప్రయత్నం మానుకోవాలని హితవు పలికారు. ముఖ్యంగా విద్యను వైద్యాన్ని ప్రైవేటీకరణ చేసి వ్యాపారం చేయాలనుకోవడం చాలా దుర్మార్గమైన చర్యని దుయ్యబట్టారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా కార్యదర్శిగా రాజాన దొరబాబు, జిల్లా సహాయ కార్యదర్శిగా రెడ్డిపల్లి అప్పలరాజును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు డిసిహెచ్ క్రాంతి, బాలేపల్లి వెంకటరమణ, రావు జగ్గారావు, రెడ్డిపల్లి అప్పలరాజు,గొల్లు గురు బాబు,బూసి పరమేశ్వరి, రాధాక్రిష్ణ, ఫణీంద్ర, జిల్లా సమితి సభ్యులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి రగ్బీ పోటీలకు చౌడువాడ హైస్కూల్ బాలికలు

విశాలాంధ్ర-కె.కోటపాడు : మండలంలోని చౌడువాడ జడ్పీహెచ్ స్కూల్ విద్యార్థినిలు దుక్కా వర్షిణి,భీమరశెట్టి పుణ్యవతి అండర్-14 బాలికల జాతీయ స్థాయి రగ్బీ జట్టుకు ఎంపికయ్యారు.ఈ విషయాన్ని హెచ్.ఎం.జీ.వి.రమణరాజు బుధవారం విలేకరులకు తెలిపారు.గత నెల 30నుంచి ఈ నెల 3వరకూకృష్ణా జిల్లా గన్నవరంలో జరిగిన అండర్-14 బాలికల రాష్ట్ర స్థాయి టోర్నమెంట్లో ఉమ్మడి విశాఖజిల్లా తరపున తమ స్కూల్ నుంచి వీరితో పాటు ఎస్.లావణ్య పి.శ్రీజ పాల్గొన్నారని అయన చెప్పారు.ఈ పోటీల్లో అద్భుతమైన ఆటతీరు కనబరచడం ద్వారా విశాఖజిల్లా రాష్ట్ర స్థాయిలో ద్వితీయ స్థానంలో నిలిచిందన్నారు.ఈ టోర్నమెంట్లో అత్యధికట్రైస్(గోల్స్) చేసిన ప్లేయరుగా వర్షిణి నిలవడం విశేషం అని చెప్పారు.టోర్నమెంట్ ఆద్యంతం ఆకట్టుకున్న ఒకే ఒక్క ప్లేయరుగా ప్రేక్షకుల మన్ననలను పొందిందని తెలిపారు.చౌడువాడ హై స్కూల్లో అండర్-14 బాల, బాలికల టోర్నమెంట్ నిర్వహించి, వారికి జాతీయ స్థాయ కోచ్ కె.వెంకటరావు ఆధ్వర్యంలో కోచింగ్ క్యాంప్ నిర్వహించి రాష్ట్ర స్థాయి టోర్నమెంట్ కి పంపించారని అయన తెలిపారు.ఈ పోటీలకు ఆది నుండి చక్కటి పోత్సాహం అందించి,వారికి శిక్షణను ఇవ్వడంలో కీలక పాత్ర వహించిన వ్యాయామ విద్యా ఉపాధ్యాయులు బి.త్రినాథరావు, బి.కిరణ్ కుమార్, సిహెచ్.త్రినాథరావు జాతీయ స్థాయికి ఎంపికైన క్రీడాకారులకి అభినందనలు తెలిపారు. జాతీయ స్థాయి పోటీలు ఈ నెలలో భువనేశ్వ ర్ లో జరుగుతాయని తెలిపారు.సాన పడితే మట్టిలో నుంచి కూడా మాణిక్యాలను వెలికి తీయవచ్చని గ్రామీణ క్రీడాకారులు నిరూపించారని అయన హర్షం వ్యక్తం చేశారు. జాతీయ స్థాయికి ఎంపికైన ఇరువురు క్రీడాకారులకు గ్రామ పెద్దలు,ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

దివ్యాంగుల సంక్షేమానికి పెద్దపీట

- వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా
- కార్పొరేట్ సంస్థల (సీఎస్ఆర్) నిధులతో ఉచితంగా బ్యాటరీ వాహనాలు
- నర్సీపట్నంలో దివ్యాంగుల సమావేశంలో అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు వెల్లడి

విశాలాంధ్ర-నర్సీపట్నం: దివ్యాంగులు ఆత్మగౌరవంతో జీవించేలా, వారికి ఆర్థిక భరోసా కల్పించేందుకు కూటమి ప్రభుత్వం ఎప్పుడూ సిద్ధంగా ఉంటుందని రాష్ట్ర శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు స్పష్టం చేశారు. బుధవారం నర్సీపట్నంలో దివ్యాంగులతో జరిగిన సమావేశంలో ఆయన వారి సమస్యలను సావధానంగా విని, పరిష్కారంపై భరోసా ఇచ్చారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా ఆయన అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగాల్లో దివ్యాంగులకు కేటాయించిన బ్యాక్‌లాగ్ పోస్టుల భర్తీపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడితో చర్చిస్తానని స్పీకర్ గారు హామీ ఇచ్చారు. వారికి ప్రభు త్వ ఉద్యోగాలలో ఉన్న రిజర్వేషన్ కోటాను మరో 1-2 శాతం పెంచేలా సీఎం దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేస్తానని తెలిపారు. అలాగే అర్హులైన దివ్యాంగులకు 35 కేజీల బియ్యం వచ్చేలా 'అంత్యోదయ' రేషన్ కార్డుల మంజూరు అంశంపై సానుకూలంగా స్పందించారు. ఇది రాష్ట్ర స్థాయి అంశమని, త్వరలోనే పరిష్కరిస్తామని చెప్పారు. సుమారు రూ. 2 లక్షల విలువ చేసే ఆధునిక బ్యాటరీ (జాయ్ స్టిక్) వాహనాలను కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ నిధుల ద్వారా ఉచితంగా అందించేందుకు కృషి చేస్తానన్నారు. విశాఖపట్నంలోని దాదాపు 30 పరిశ్రమల యాజమాన్యాలతో మాట్లాడి, సుమారు 60 మందికి పైగా ఈ వాహనాలు అందజేస్తామని హామీ ఇచ్చారు. అయితే, ఈ వాహనాలు నడిపేందుకు లబ్ధిదారులకు కనీస అవగాహన ఉండాలని, వారికి అవసరమైతే లైసెన్సులు కూడా ఇప్పిస్తామన్నారు. దివ్యాంగుల సంఘం భవన నిర్మాణం కొరకు స్థలం కేటాయించినట్లు తెలిపారు. అలాగే దివ్యాంగులు గ్రూపులుగా ఏర్పడితే బ్యాంకుల ద్వారా సబ్సిడీ రుణాలు ఇప్పించే బాధ్యత తనదని తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం దివ్యాంగులు సుమారు వందమంది పాల్గొన్నారు...

పాయకరావుపేట పీహెచ్‌సీని రాష్ట్ర హోం మంత్రి అనిత ఆకస్మిక తనిఖీ

ఆరోగ్య కేంద్రంలో డాక్టర్లు లేకపోవడంపై ఆగ్రహం

విశాలాంధ్ర-పాయకరావుపేట: పాయకరావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత అకస్మిక తనిఖీ చేశారు. ఆ సమయంలో ఆరోగ్య కేంద్రంలో పనిచేసే వైద్యులు లేకపోవడంపై ఉన్న సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సిబ్బంది పనితీరు పట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. విధులకు హాజరు కావలసిన డాక్టర్ అందుబాటులో లేకపోవడం, కుర్చీ ఖాళీగా ఉండటం, విధులకు హాజరైన నర్స్ రిజిస్టర్‌లో సంతకం పెట్టకపోవడం, యూనిఫార్మ్‌లో లేకపోవడం వంటి అంశాలను మంత్రి అనిత సిబ్బందిని ప్రశ్నించారు. ఆరోగ్య కేంద్రం లోని ల్యాబ్, వార్డులు, అందుబాటులో ఉన్న మందులు, ఓపీ సేవలను పరిశీలించారు. హాస్పిటల్ పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా లేకపోవడంతో సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే అనకాపల్లి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారితో ఫోన్లో మాట్లాడి ఆరోగ్య కేంద్రంలో పనిచేసే డాక్టర్, సిబ్బందికి తక్షణమే షోకాజ్ నోటీసులు జారీ చేసి, వివరణ కోరాలని ఆదేశించారు. అలాగే ఆరోగ్య కేంద్రం చుట్టుపక్కల ఉన్న ఆక్రమణలను పరిశీలించి, వాటిపై కఠిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను హెూం మంత్రి వంగలపూడి అనిత ఆదేశించారు.

ప్రజా దర్బార్ కు విశేష స్పందన

విశాలాంధ్ర-నక్కపల్లి : మండలంలో బుధవారం రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత క్యాంపు కార్యాలయం వద్ద ప్రజా దర్బార్ కార్య క్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాయకరావుపేట నక్కపల్లి ఎస్ రాయవరం కోటవురట్ల మండలాల నుంచి ప్రజలు వారి సమస్యలపై వినతులు అందించేందుకు అధిక సంఖ్యలో వచ్చారు. ఈ మేరకు ప్రజలతో మంత్రి ఆప్యాయంగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకుని కొన్ని సమస్యలు అక్కడికక్కడే పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టారు. మరికొన్ని సమస్యలను పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ప్రజా సమస్యలు పరిష్కార చూపడమే లక్ష్యంగా ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని ఆమె తెలిపారు. ముఖ్యంగా పించన్లు రెవెన్యూ విద్యుత్ హౌసింగ్ వ్యవసాయ శాఖల నుండి ఎక్కువ ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల అధికారులు ప్రజాప్రతినిధులు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం

విశాలాంధ్ర -మాకవరపాలెం: మండల కేంద్రం మాకవరపాలెంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని విద్యాశాఖ అధికారులు ఘనంగా నిర్వహించారు. స్థానిక మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఉన్న భవిత కేంద్రంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా దివ్యాంగ విద్యార్థులకు వివిధ పోటీలు, పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో భాగంగా మండల ఇంజనీరింగ్ అధికారి కె.సోమశేఖర్ ను సత్కరించారు. ఇక్కడే నిర్వహించిన సభలో మండల విద్యాశాఖ అధికారి మూర్తి మాట్లాడుతూ దివ్యాంగ విద్యార్థులు ఆత్మ విశ్వాసంతో అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, భవిత కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

ఉగ్గినపాలెం ఏలేరు కాలువలో ఏడేళ్ల బాలుడు గల్లంతు

బాలుని కోసం గజ ఈతగాళ్లతో గాలింపు చర్యలు

విశాలాంధ్ర-కశింకోట: ఏలేరు కాలువలో బుధవారం ఏడేళ్ల బాలుడు గల్లంతయ్యాడు. వివరాల్లోకి వెళితే... అచ్యుతాపురం మండలం కొండకర్ల గ్రామానికి చెందిన సబ్బి శ్రీను కుమారుడు సబ్బి రిత్విక్ . కశింకోట మండలం ఉగ్గిన పాలెం గ్రామంలో, బంధువులు ఇంటికి అయ్యప్ప స్వామి ఇరుముల్లు కు బుధవారం ఉదయం వాళ్ల తాతయ్యతో వచ్చాడు. ఇదు

ముళ్ళు అవుతుండగా రిత్విక్ మరొక బాలుడు ఏలేరు కాలువ లో స్నానం చేయటానికి ప్రయత్నించగా రిత్విక్ కాలు జారీ ఏలేరుకాలువలో పడిపోయాడు. బాలుడు కొరకు స్థానిక గజ ఈతగాళ్లను పెట్టి సిఐ స్వామి నాయుడు, తాసిల్దార్ తిరుమలరావు గాలింపు చర్యలు చేపట్టారు. కానీ సాయంత్రం అయినా బాలుడు ఆచూకీ కనిపించలేదు. విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు సబ్బి శ్రీను, రోహిణి, బంధువులు కన్నీరు మున్నీరయ్యారు.

మావో సానుభూతిపరులకు సీఐ కౌన్సిలింగ్

విశాలాంధ్ర-నాతవరం: ప్రస్తుతం మావోయిస్టు వారోత్సవాల నేపథ్యంలో, గతంలో నాతవరం మండలం కొయ్యూరు మండలం బోర్డర్ లో ఉన్న ఏజెన్సీ గ్రామాల నుండి మలేషియా సభ్యులు మరియు సరుగుడు, తాండవ దళంలో పనిచేసిన వారికి సహకరించిన పలువురు సభ్యులను, సానుభూతిపరులను బుధవారం నాతవరం పోలీస్ స్టేషన్కు పిలిపించి, వారికి నర్సీపట్నం గ్రామీణ ఇన్స్పెక్టర్ ఎల్ రేవతమ్మ కౌన్సిలింగ్ చేయడం జరిగింది. ప్రస్తుత జీవన శైలిలో వారు ఏ విధంగా ఉంటున్నారు అని తెలుసుకొని, కొత్త వ్యక్తులకు ఆశ్రయం ఇవ్వొద్దని, అనుమానంగా ఎవరు కనిపించిన వెంటనే పోలీస్ అధికారులకు తెలియజేయాలని సూచించడం అయినది. సానుభూతిపరుల సమస్యలను తెలుసుకొని, సత్ ప్రవర్తన కోసం నాతవరం తహసీల్దార్ వద్ద బైండోవర్ నమోదు చేయడం జరిగింది. అనకాపల్లి జిల్లా పోలీస్ తరఫు నుండి యువతకు ఉద్యోగాల నిమిత్తం భరోసాగా సహాయ సహకారాలు ఉంటాయని రేవతమ్మ తెలిపారు. ఆమె వెంట నాతవరం ఎస్ఐ తారకేశ్వరరావు ఉన్నారు.

రాష్ట్రస్థాయి కౌశల్ పోటీలకు రేవు పోలవరం విద్యార్థులు ఎంపిక

విశాలాంధ్ర-ఎస్.రాయవరం: మండలంలో రేవు పోలవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉన్నత పాఠశాల విద్యార్థులు ఐశ్వర్య ,దుర్గాప్రసాద్, భారతి ఇటీవల నిర్వహించిన నా స్థాయి కౌశల్ పోటీలలో విజయం సాధించి రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు అరుణ మాట్లాడుతూ ఇటువంటి పోటీల్లో విజయం సాధించడం రాష్ట్రస్థాయికి ఎంపిక అవడం గర్వంగా ఉందని పేర్కొన్నారు. గత కొంతకాలంగా వారికి శిక్షణ ఇస్తున్న స్వర గౌరీ ను పలువురు అభినందించారు.

ఏకగ్రీవంగా ఏపీ పీఆర్ మినిస్టీయల్ ఉద్యోగుల సంఘం ఎన్నికలు

విశాలాంధ్ర-రావికమతం: ఎపి పీ ఆర్ మినిస్ట్రీయల్ ఉద్యోగులు సంఘం రావికమతం శాఖ ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయని ఎన్నికల అధికారి సి హెచ్ సింహాచలం తెలిపారు. బుధవారం మండల కేంద్రం లో రావికమతం, బుచ్చెయ్యపేట మండలాలకు చెందిన ఉద్యోగులు సమావేశం నిర్వహించారు. అనంతరం సంఘం అధ్యక్షులు గా రావికమతం ఏవో ఎన్ వి హెచ్ఎస్ఆర్ స్వామి, ఉపాధ్యక్షులుగా ఎన్ ఆశ ప్రియదర్శిని, కార్యదర్శి గా జి.గంగాధర్,సహాయ కార్యదర్శిగా జీఎన్‌వివి శ్యామ్ కుమార్, కోశాధికారిగా ఎన్‌రాజు, జిల్లా కౌన్సిల్ మెంబర్లుగా ఎ. సత్యనారాయణ, రామారావు ఏకగ్రీవంగా ఎన్నిక అయ్యారని ఎన్నికల అధికారి సింహాచలం వివరించారు. ఈ కార్యక్రమం లో రెండు మండలాలకు చెందిన ఉద్యోగులు పాల్గొన్నారు..

బ్రాండిక్స్ కు ఫిక్కీ సస్టెయినబుల్ డెవలప్మెంట్ లీడర్‌షిప్ అవార్డు

విశాలాంధ్ర-అచ్యుతాపురం : బ్రాండిక్స్ ఇండియా అపరల్ సిటీ (బిఐఏసి)కు , ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ చాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీస్ (ఎఫ్ఐసిసిఐ) నిర్వహించిన స్వచ్ ఇండస్ట్రియల్ పార్క్ అవార్డ్స్ 2025 లో క్యాటగిరి 2 జ్యూరీ అవార్డ్స్ కింద సస్టెయినబుల్ డెవలప్మెంట్ లీడర్‌షిప్ అవార్డు అందుకున్నట్లు బ్రాండిక్స్ ప్రతినిధులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హత ప్రమాణాలు, వ్యర్థాల నిర్వహణ, పర్యావరణ స్థిరత్వం, మౌలిక వసతులు వంటి నాలుగు విభాగాలపై జరిగిన మూల్యాంకనంలో బ్రాండిక్స్ ఇండియా అపరల్ సిటీ స్థిరమైన అభివృద్ధిలో దేశంలో ముందంజలో నిలిచిన పారిశ్రామిక పార్క్‌లలో ఒకటిగా గుర్తింపు పొందిందన్నారు . జీరో ల్యాండ్‌ఫిల్ అపారల్ పార్క్‌గా మారడం, రాష్ట్రంలో తొలి సౌర స్లడ్జ్ డ్రైయింగ్ టెక్నాలజీ అమలు, అలాగే సంవత్సరాంతంలో 30% పైగా నీటి అవసరాలు తీర్చే వర్షపు నీటి హార్వెస్టింగ్ వంటి స్థిరమైన అభివృద్ధి చర్యలకు గాను ఈ అవార్డు లభించిందన్నారు. బిఐఏసి తరఫున ఈ అవార్డును శ్రీ కుషాల్ మోతియాని స్వీకరించారు.

పిడిఎస్ రేషన్ బియ్యం పట్టుకున్న పోలీసులు

విశాలాంధ్ర-చోడవరం: మండలంలోని వాసవీ రైస్‌మిల్ నుండి వెంకన్నపాలెం రైస్ మిల్లు కు ఆటోలో తరలిస్తున్న 1000 కేజీలు, (20 బస్తాలు) పిడిఎస్ రేషన్ బియ్యం పోలీసులు బుధవారం పట్టుకున్నారు. బియ్యంతో పాటు ఆటోను చోడవరం స్టేషన్కు తరలించారు తదుపరి వివరాలు పోలీసులు విచారణలో తెలియాల్సి ఉంది.

లోను తీసుకున్న పాడిరైతు మరణిస్తే రుణమాఫీ

విశాలాంధ్ర -అచ్యుతాపురం : లోను (రుణం) తీసుకున్న పాడిరైతు మరణిస్తే , లోను తిరిగి చెల్లించవలసిన అవసరం లేదని హెరిటేజ్ డెయిరీ మేనేజర్ కూండ్రపు శేష అన్నారు . మండలంలో ఎం జగన్నాథపురం గ్రామంలో హెరిటేజ్ డెయిరీకి పాలు సరఫరా చేస్తున్న పాడిరైతు పోలినాటి ఎర్రినాయుడు ఇటీవల లోను తీసుకోని మృతి చెందాడు . బుధవారం మేనేజర్ శేష మ ృతుడు కుటుంబాన్ని కలిసి రైతు లోను తీసుకుని రెండు వాయిదాలు మాత్రమే చెల్లించాడని , ఆ లోనును(రుణాన్ని) హెరిటేజ్ డెయిరీ భరిస్తుందని మ ృతుడు కుటుంబానికి తెలిపారు . హెరిటేజ్ డెయిరీ పాడిరైతులకు ఎల్లప్పుడు అండగా ఉంటుందన్నారు . ఈ కార్యక్రమంలో బి నాగేశ్వరరావు బి బాబురావు పి నూకరత్నం పి రాంబాబు కె సత్యరావు బి చిన్నరమణ జి రామక ృష? తదితర పాడిరైతులు పాల్గొన్నారు .

నేడు మన పల్లెకు-మన ఎమ్మెల్యే కార్యక్రమం

విశాలాంధ్ర-సబ్బవరం: మండలంలోని టెక్కలిపాలెం, అంతకాపల్లి పంచాయతీ రావులమ్మపాలెం గ్రామాల్లో గురువారం మన పల్లెకు-మన ఎమ్మెల్యే కార్యక్రమం జరుగుతుందని జనసేన పార్టీ మండల అధ్యక్షుడు కర్రి కనకరాజు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు హాజరవుతారని తెలిపారు. ఈ కార్యక్రమం ఉదయం 11 గంటలకు టెక్కలిపాలెం పంచాయతీ, 12 గంటలకు అంతకాపల్లి పంచాయతీ రావులమ్మపాలెం గ్రామంలో జరుగుతుందన్నారు. గ్రామాల్లో సమస్యలు ఎమ్మెల్యే నేరుగా తెలుసుకొని, ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తారని చెప్పారు. సమస్యలు పరిష్కారానికి ఎమ్మెల్యే క ృషి చేస్తారని ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజలు, కూటమి నాయకులు పాల్గొనాలని కోరారు.

సేంద్రియ ఎరువులు వినియోగం వ్యవసాయం కు ఎంతో మేలు

రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత

విశాలాంధ్ర-యస్.రాయవరం: సేంద్రియ ఎరువులు వినియోగించడం వల్ల వ్యవసాయానికి మేలు జరుగుతాదని రాష్ట్ర హెూం శాఖ మంత్రి వంగలపూడి అనిత అన్నారు .బుధవారం మండలంలోని గుడివాడ గ్రామంలోని రైతు సేవా కేంద్రం వద్ద రైతన్న మీకోసం రైతు వారోత్సవాల్లో భాగంగా రైతులతో ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహించారు .ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ ఇన్ చార్జ్ ఏడి ఉమా ప్రసాద్ వ్యవసాయం సాగు ఎరువుల వినియోగం తదితర వాటిలపై పవర్ పాయింట్ ద్వారా వివరించారు ఈ సందర్భంగా మంత్రి అనిత మాట్లాడుతూ... రైతులు సేంద్రియ ఎరువుల వినియోగంపై ద ృష్టి సారించాలని ప్రభుత్వం అన్ని విధాల సహకరిస్తాదని పేర్కొన్నారు . సేంద్రీయ వ్యవసాయం వచ్చే సీజన్ నాటికి మరింత విస్తరించాలని సూచించారు. రైతు సేవా కేంద్రాల ద్వారా పండిన పంటలను కొనుగోలు చేసి 24 గంటల్లో రైతుల ఖాతాలోకి డబ్బులు జమ చేస్తున్నామని ఇప్పటికే అన్నదాత సుఖీభవ పిఎం కిసాన్ ద్వారా పెట్టుబడి సహాయం అందించడం జరుగుతుందన్నారు .రాష్ట్రం లోని కూటమి ప్రభుత్వము వ్యవసాయానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని వెల్లడించారు. అంతకుముందు లక్ష్మీపతి రాజుపేట లో డ్రాగన్ ఫ్రూట్ సాగును పరిశీలించి ఆ రైతు అయినా బోట్టా వరహాలు తో సాగు వివరాలు అడిగి తెలుసుకున్నారు. సభ వద్ద సేంద్రియ ఎరువుల ద్వారా పండించిన కూరగాయలను సేంద్రియ మందులను పరిశీలించారు .అనంతరము బంగారమ్మ పాలెం గ్రామానికి మత్స్యకారులకు చెందిన మదర్ థెరీసా మహిళా సహకార సంఘ సభ్యులకు రెండు లక్షల 54 వేల రూపాయల అందజేశారు . ఈ కార్యక్రమంలో రాష్ట్ర కొప్పుర వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ లాలం కాశీనాయుడు ,టిడిపి నియోజకవర్గ కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ ,ఎంపిపి కె. వెంకటలక్ష్మి ,జడ్పీటిసి కాకర దేవి,వైస్ ఎంపీపీ బొలిశెట్టి గోవిందరావు ఎంపీపీ వై వినోద్ రాజు,స్థానిక సర్పంచ్ దూళి శ్రీనుబాబు ,మండల తెలుగుదేశం అధ్యక్షుడు అమలకంటి అబద్ధం ,టిడిపి సీనియర్ నాయకులు నల్లపరాజు వెంకటరాజు ,పిఎసిఎస్ చైర్మన్ల తుమ్మపాల నాగేశ్వరరావు , గుర్రం రామకృష్ణ, రెడ్డి పవన్ కుమార్ ,తహసీల్దార్ జె .రమేష్ బాబు, ఎంపీడీవో మీనా కుమారి ,మండల వ్యవసాయ అధికారి సౌజన్య ,ఐటిడిపి జిల్లా అధ్యక్షుడు భీమరశెట్టి శ్రీనివాసరావు ,మండల తెలుగు యువత అధ్యక్షుడు కోడ లోవరాజు ,స్థానిక నాయకులు సురేష్ రాజు,కిట్టు,మామిడి కృష్ణ తదితరులు పాల్గొన్నారు .

ప్రశాంతి పాలిటెక్నిక్ విద్యార్థులు స్వచ్ఛభారత్

విశాలాంధ్ర-అచ్యుతాపురం : స్థానిక ప్రశాంతి పాలిటెక్నిక్ విద్యార్థులు ఆధ్వర్యంలో బుధవారం అచ్యుతాపురంలో ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరంలో బాగంగా స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు . ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ అధికారిని ధనలక్ష్మి మాట్లాడుతూ జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ఏడు రోజుల క్యాంప్ లో బాగంగా మెడికల్ క్యాంప్ , డ్రగ్స్ నిర్మూలన అవగాహన కార్యక్రమంలు, వికశిత్ భారత్ యంగ్ డైలాగ్ వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు.

అభాగ్యులు, అనాథలకు అండగా...

జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ రాజాన వీర సూర్యచంద్ర

విశాలాంధ్ర-నర్సీపట్నం: బుధవారం నర్సీపట్నం నియోజకవర్గ పరిధిలోని అనాథలు, సహాయం కోసం ఎదురుచూస్తున్న అభాగ్యులకు దుస్తులను పంపిణీ చేశారు. తీవ్రమైన శీతాకాలం సమీపిస్తున్న తరుణంలో వారికి అవసరమైన బట్టలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సమాజంలో ఉన్న ప్రతి మనిషికి కనీస జీవన హక్కులు, గౌరవం, రక్షణ కల్పించడం ప్రతి బాధ్యత గల పౌరుడి కర్తవ్యమని అన్నారు. రాజకీయాలు ప్రజలకు సేవ చేయడానికి ఉన్న వేదిక మాత్రమేనని, అందుకు మించినది మానవత్వం అని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు వెంకటరమణతో పాటు పలువురు స్థానిక సభ్యులు పాల్గొన్నారు.

రోలుగుంటలో మెగా పీటీఎం - 3.0 కు సిద్ధం..

ఎంఈఓలు ఆదేశం

విశాలాంధ్ర-రోలుగుంట: రాష్ట్రవ్యాప్తంగా ఈ నెల 5వ తేదీన జరగనున్న మెగా పీటీఎం 3.0 (పేరెంట్-టీచర్ మీటింగ్) కార్యక్రమాన్ని పురస్కరించుకుని రోలుగుంట మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో సమగ్ర ఏర్పాట్లు జరుగుతున్నాయని మండల విద్యాశాఖాధికారులు జాన్ ప్రసాద్, జగ్గారావు తెలిపారు. విద్యార్థుల విద్యా ప్రగతి, హాజరు వివరాలు, నేర్పడంలో ఉన్న బలహీనతలు, బలపాయాలు వంటి అంశాలను తల్లిదండ్రులకు విపులంగా వివరించాలని వారు టీచర్స్‌కు సూచించారు. ఈ సందర్భంగా పేరెంట్స్, ఎస్ఎంసీ సభ్యుల సమక్షంలో విద్యార్థుల ప్రగతి నివేదికలను అధికారికంగా ప్రదర్శించాల్సిందిగా ఆదేశించారు. ఎంఈఓలు మాట్లాడుతూ.. "తల్లిదండ్రుల భాగస్వామ్యం విద్యార్థుల విద్యా అభివ ృద్ధికి ఎంతో కీలకం. అందుకే మెగా పీటీఎం 3.0 సమయంలో ప్రతి విద్యార్థి ప్రగతి, నేర్పు స్థాయి, హాజరు వివరాలను పారదర్శకంగా తెలియజేయాలి. విద్యార్థుల భవిష్యత్తు గురించి టీచర్లు, పేరెంట్స్ కలిసి సమాలోచనలు జరిపి, అవసరమైన వ్యూహాలు సిద్ధం చేయాలి," అన్నారు. అంతేకాకుండా రాష్ట్రంలో అమలు చేస్తున్న ఎఫ్.ఎల్.ఎన్ కార్యక్రమాల ద్వారా చిన్న తరగతుల పిల్లలకు ప్రాథమిక భాషా సామర్థ్యాలు, గణిత అవగాహన పెంపొందుతున్నప్పటికీ, ఇంకా వెనుకబడిన విద్యార్థులను గుర్తించి ప్రత్యేక ద ృష్టి పెట్టాలని వారు సూచించారు. మెగా పీటీఎం తర్వాత కూడా ప్రగతిలో వెనుకబడిన విద్యార్థుల కోసం ప్రత్యేక తరగతులు నిర్వహించనున్నట్లు ఎంఈఓలు తెలిపారు. ఇందుకోసం ప్రతి పాఠశాల టీచర్లు ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేసి, విద్యార్థుల నేర్పడాన్ని వ్యక్తిగతంగా పరిశీలించాలని సూచనలు జారీ చేశారు. పాఠశాల, పేరెంట్ సమన్వయంతో విద్యార్థుల విద్యా ప్రమాణాలను మెరుగుపరచడమే ఈ కార్యక్రమ ప్రధాన లక్ష్యమని అధికారులు స్పష్టం చేశారు. మండలంలోని అన్ని పాఠశాలల్లో ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి టీచర్లు సమగ్ర ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు.

IN THE HONOURABLE COURT OF THE SPECIAL MAGISTRATE-VII AT VISAKHAPATNAM
CC:1969/2023

Between:
Shriram Transport Finance Company Ltd., Visakhapatnam, Rep. By its GPA Holder ... **Complainant**
And:
Veeramalla Siva Ganesh ...**Accused**

To
Accused:
Veeramalla Siva Ganesh, S/o Tatayyalu, D/No. 16-451, Durgalamma Colony, Near Hanuman Temple, Cheedikada Road, ChodavaramVillage & Mandal, Anakapalli District, Andhra Pradesh-531036.

PROCLAMATION REQUIRING THE APPEARANCE OF ACCUSED

Whereas, the complainant :Shriram Transport Finance Company Ltd,have filed the above case against the accused: Veeramalla Siva Ganesh, for the offence punishable under Section: 138 of N.I Act, and the accused not claimed the summons which is sent through the court in the above matter and thereby Honourable Court has issued NBW Warrant against you and you have been continuously absent and there was no representation on your behalf. This proclamation is made as directed vide order dated: 17-11-2023 by Honourable Court. Therefore, you are hereby required to appear before the Honourable Court on **10-12-2025 at 10:30 a.m.**, failing which you will be treated as an Absconder and the matter will be proceeded further in your absence.

(BY ORDER OF THE COURT)

B.BHANU PRASAD BABU , ADVOCATE
D.No: 4-156/0, R.R.V PURAM,
VISAKHAPATNAM-29. Mobile: 9177909096

IN THE HONOURABLE COURT OF THE PRL. CIVIL JUDGE (SENIOR DIVISION) AT ANAKAPALLI
IP NO:4/2023

Between:
Molli Varalakshmi
......Petitioner/insolvent
And:
Rajana Durga etc., ... Respondents
R-8: **Kattamuri Babji** S/o not known, aged 38 years, Sonu Photo Studio, Opp:SBI, Anaka palli, Anakapalli Mandal Anaka palli District.
R-15 Dunga China Ammalu @Radhamma w/o not known, aged35 yrs,Gumasta colony, Golagam village, Anakapalli Mandal,Anakapalli District.
R-27 Lalam Nagendra Babu S/o not known aged 45yrs, Opp: Sattiamma Temple,Dasarigedda road, Anakapalli, Anakapalli Mandal Anakapalli District.
R-35 M.Venkatachalam S/o not known aged 43 years, residing at Backside of Ramachandra Theatre, Narasingaraopeta, Anakapalli, Anakapalli Mandal Anakapalli District.

Notice

Please take notice that the above I.P filed by the petitioner/insolvent, the above matter stands posted to **08-12-2025** for your appearance either in person or through your Advocate before the above named court. Hence, you are directed by the Honourable court to appear before it at **10.30** am on **08-12-2025,** failing which the matter will be decided according to law in your absence.

Y.Sai Ram B.A.B.L.,
N.Krishna B.A.B.L., Advocates,
Anakapalli
Mobile no:9381689345

ఘనంగా హనుమద్ వ్రతం, ...

శ్రీశ్రీశ్రీ సచ్చిదానంద సద్గురు శ్రీ రామానందగిరి గురు పీఠం లో సువర్చల హనుమత్ కళ్యాణం ...

విశాలాంధ్ర-చోడవరం: మండలంలోని జి. జగన్నాధపురం శివారు సీతారామ పురంలో బుధవారం హనుమత్ వ్రతం పర్వ దినం పురస్కరించుకుని శ్రీ పరుశురాం గురువుగారి ధ్యాన మందిరంలో శ్రీ సువర్చల హనుమత్ కళ్యాణంను బులుసు ప్రశాంత్ శర్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వేకువ జాము నుండి హనుమంతునికి మన్యు సూక్త పూర్వకంగా పాలు, పంచామృతములు ఫలోదక అభిషేకములు అనంతరం తమలపాకులు, సింధూరంతో విశిష్ట పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం 8 గంటల నుంచి పరశు రామ గురు పీఠంలో కళ్యాణ మహోత్సవం జరిపించారు. ప్రత్యేక ఆహ్వానితులుగా శ్రీ విష్ణు దేవానంద మహారాజ్, (శ్రీ శివానంద ఆశ్రమం గొర్రపల్లి పీఠాధిపతులు) శ్రీ శారదా నంద స్వామి (శ్రీ రామకృష్ణ మఠం), శ్రీ శంకర విద్యానంద సరస్వతి , (శృంగేరి పరంపర శ్రీవిద్య పీఠం) , వారిచే సత్సంగత్యం మరియు సమరసత ఫౌండేషన్ ప్రచారకులు ప్రత్యేక ఆహ్వానితులుగా కార్యక్రమ నిర్వహణ జరిపించారు. మధ్యాహ్నం 12 గంటల నుండి అన్న సమారాధన, గురు ప్రసాదం పంపిణీ జరిపారు. ఈ కార్యక్రమంలో హనుమత్ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

దేవిపురంలో మార్గశిర పౌర్ణమి దత్త జయంతి వేడుకలకు ముస్తాబు

విశాలాంధ్ర-సబ్బవరం: మండలంలోని దేవిపురంలో శ్రీ సహస్రాక్షి రాజరాజేశ్వరి దేవి పీఠంలో గురువారం మార్గశిర పౌర?మి, దత్త జయంతి పుణ్యదినాన్ని కదు రమ్యం గా జరిపించడానికి శరవేగంగా ముస్తాబు చేసినట్లు దేవిపురం నిర్వాహకులు కందర్ప ప్రభాకర్ తెలిపారు. గురువారం ఉదయం నుండి శ్రీ దత్తాత్రేయ స్వామికి ప్రత్యేక పూజలు అలాగే ఆహుతులైన భక్తులు స్వహస్తాలతో పంచామృత అభిషేకం జరుపుతారు.అటుపైన దత్తాత్రేయ స్వామి మందిర ముంగిట్లో శ్రీ దత్త హోమం జరుగును. అలాగే పౌర?మి సందరరేగా శ్రీ సహస్రాక్షి అమ్మవారికి కూడా పంచామృత అభిషేకం జరుగుతుందని తెలిపారు. ప్రధాన హోమశాలలో ప్రత్యేకం గా శ్రీ విద్యా రణ్య సంపుటిత శ్రీ సూక్త మహా లక్ష్మీ హోమం జరుగుతాయని, ఈ పుణ్య దినాన దత్త దర్శనం శాఖల అభీష్ట ఫలసిద్ధి దొరకుతుందని గురుమాత శ్రీమతి అన్న పూర్ణమ్మ తెలియ జేసి అందరూ వచ్చి దర్శించమని తెలియజేస్తున్నారు.

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడిగా గండి సన్నిబాబు. (జూనియర్ రాజీవ్ గాంధీ) ఎన్నిక

విశాలాంధ్ర-సబ్బవరం: మండలంలోని అమృతపురం గ్రామానికి చెందిన గండి సన్నిబాబు అలియాస్ జూనియర్ రాజీవ్ గాంధీ ఎన్నికయినట్లు ఒక ప్రకటనలో తెలిపారు.ఈ మేరకు అయన మాట్లాడుతూ ఎ ఐ సీ సీ సెక్రటరీ సుశాంత్ మిశ్రా నియామక పత్రం తనకు పంపినట్లు తెలిపారు. తనపై నమ్మకం ఉంచి తనకుఓ పదవి ఇచ్చినందుకు శక్తివంచన లేకుండా కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. తాను గతంలోబొట్టం శ్రీరామామూర్తి హయాం నుంచి ఇంతవరకు కాంగ్రెస్ పార్టీలోనే ఉంటూ అనునిత్యము సోనియా గాంధీ,ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ పేర్ల మీద ఎప్పుడు ఏ కార్యక్రమం జరిగినా మర్చిపోకుండా సబ్బవరం సెంటర్లో వారి విగ్రహాలకు పూలబాలవేసి పూల మాలలు వేసి నివాళులార్పిస్తున్న వ్యక్తి నిలిచారు.అయితే ఈయన వేషధారణ నిత్యం రాజీవ్ గాంధీ లా ఉండడంతో మండల వాసులంతా ఈ ఈయనను జూనియర్ రాజీవ్ గాంధిగా పిలుస్తారు. మన రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో లేదు కాబట్టి ఇతనిని పెద్దగా మిగతా పార్టీ వాళ్ళు పట్టించుకోలేదు. ఎంతోమంది పార్టీ వాళ్ళు ఇతనిని వేరే పార్టీ లోకి పిలిచిన కాంగ్రెస్ పార్టీలోనే ఉన్నారు.

టిడిపి నాయకులు గొర్రెల రాజబాబు కుటుంబాన్ని పరామర్శించిన హోం మంత్రి అనిత

విశాలాంధ్ర -పాయకరావుపేట: పాయకరావుపేట పట్టణానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు, జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు, మాజీ వైస్ ఎంపిపి గొర్రెల రాజబాబు కుటుంబాన్ని రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత పరామర్శించారు. రాజబాబు తల్లి గొర్రెల వెంకటలక్ష్మి ఇటీవల మృతి చెందారు. ఈ సందరరేగా కుటుంబాన్ని పరామర్శించి మ ృతి చెందిన వెంకటలక్ష్మి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ పెదిరెడ్డి చిట్టిబాబు, టిడిపి మండల అధ్యక్షులు చించలపు ప్రదీప్, పట్టణ అధ్యక్షులు యాళ్ల వరహాల బాబు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం

విశాలాంధ్ర-యస్ .రాయవరం : రాష్ట్ర సమగ్ర శిక్ష మరియు మండల, విద్యాశాఖ వారి ఆదేశాలతో గోకులపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భవిత కేంద్రం నందు సహిత ఉపాధ్యాయుడు రజనీకాంత్ పట్నాయక్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు గొంది రాజు మాట్లాడుతూ.... దివ్యాంగులు కూడా సమాజంలో ఒక భాగమేనని, వీరు కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నో మంచి కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయి అని ఉదాహరణ కి ప్రభుత్వ ఉద్యోగాల్లో 4% శాతం, 10 వ తరగతి దివ్యగుల పిల్లలకు 5 సబ్జెక్ట్ మాత్రమే, అలాగే 10 మార్కులకే పాస్ అని, అలాగే స్కూల్ లో చదివే దివ్యంగ పిల్లలకి ప్రతి సంవత్సరానికి 6 వేలు, అలాగే వారికి కావసిన ఉపకారణాలు ఉచితంగా అందించమే కాకుండా భవిత కేంద్రంలో ఉచిత విద్యాని అభ్యశించాలని ప్రత్యేక ఉపాధ్యాయులు మరియు ఫిజియోతెరపిస్ట్ లను నియమించి వారి భవిష్యత్ బాగుండాలని రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో మంచి కార్యక్రమాలు చేస్తున్నాయని వివరించడం జరిగింది. అలాగే దివ్యంగ పిల్లలకి ఆట, పాటలని నిర్వహించి విజేలకి బహుమతులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రైమరీ హెచ్ఎం సుబ్బారావు ఉపాధ్యాయులు చింతలపూడి త్రినాధ రావు,అప్పారావు, మోహన రావు,,లక్ష్మి, స్వర్ణకళా, అరుణ, స్కూల్ కమిటీ సభ్యులు దివ్యాంగ పిల్లలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు .

దివ్యాంగుల సమస్యలపై ఎమ్మెల్యేకు వినతి

విశాలాంధ్ర -అచ్యుతాపురం: దివ్యాంగుల సమస్యలను పరిష్కరించాలని ఇంటిగ్రేటెడ్ దివ్యాంగుల ఆశ్రమ పాఠశాల వ్యవస్థాపకులు , జాతీయ అవార్డు గ్రహీత పిఎస్ టి పట్నాయక్ , ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ ను కలిసి వినతి పత్రం అందజేశారు . బుధవారం దివ్యాంగుల దినోత్సవం సందరరేగా అచ్యుతాపురంలో గల ఎస్టిబిఎల్ లో గల ఎమ్మెల్యే నివాసంలో ఆయన ఎమ్మెల్యేను కలిశారు . వినతిపత్రాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణాన్ని సిఎస్ఆర్ నిధులతో నిర్మిస్తానని హామీ ఇచ్చారు . ఎమ్మెల్యే మాట్లాడుతూ దివ్యాంగుల కోసం తాను అసెంబ్లీలో మాట్లాడి ఆటిజం కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు . ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు బైలపూడి శ్రీరామదాసు , ద్వారపురెడ్డి బాబ్జి , దివ్యాంగులు తదితరులు పాల్గొన్నారు .

ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు ని కలిసిన గోటివాడ

విశాలాంధ్ర-సబ్బవరం: పెందుర్తి నియోజకవర్గం సుజాతనగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఇటావల బీజేపీ ఎస్ సి మోర్చా అనకాపల్లి జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైన గొటివాడ సామ్రాట్ కుమార్ జనసేన పార్టీ ఉమ్మడి విశాఖపట్నం రూరల్ అధ్యక్షులు, పెందుర్తి నియోజకవర్గం శాసన సభ్యులు పంచకర్ల రమేష్ బాబు ని బుధవారం మర్యాద పూర్వకంగా కలిసి ప్రత్యేక క ృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా సామ్రాట్ కుమార్ ని శాలువాతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ అనకాపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి గొర్లి రాము నాయుడు , వేగి దివాకర్ , బైలపూడి హరగోపాల్, పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులకు రాజాబాబు చేయూత : డిసిఇబి మెటీరియల్స్ పంపిణీ

విశాలాంధ్ర-రోలుగుంట: రోలుగుంట మండలం కుసర్లపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో పదో తరగతి చదువుతున్న 34 మంది విద్యార్థులకు డిసిఇబి స్టడీ మెటీరియల్స్‌ను శుభం ఇనాం కన్స్ట్రక్షన్స్ మేనేజింగ్ డైరెక్టర్ ఎం.రాజాబాబు పంపిణీ చేశారు. ఈ సహాయాన్ని ఆయన గత నాలుగు సంవత్సరాలుగా వరుసగా అందించడం విశేషం. విద్యార్థుల విద్యా అభివ ృద్ధి కోసం నిరంతరం ముందుకు వస్తున్న రాజాబాబు సేవలను పాఠశాల హెచ్ఎం శెట్టి మోహన్‌రావు కార్యక్రమంలో ప్రశంసించారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు మెరుగైన వనరులు అందించడంలో ఆయన చేస్తున్న ఆర్థిక సహాయం పాఠశాల అభివ ృద్ధికి దోహదపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జి.రమేష్, జె.సాంబశివరావు, ఎం.సత్తిబాబు తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు. విద్యార్థులు కూడా రాజాబాబు అందించిన స్టడీ మెటీరియల్స్‌పై ఆనందం వ్యక్తం చేస్తూ, పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధిస్తామని చెప్పారు.

ఆదిత్య డిగ్రీ కళాశాలలో క్యాన్సర్ పై అవగాహన

విశాలాంధ్ర-అనకాపల్లి: ఆదిత్య డిగ్రీ కళాశాల, లయన్స్ క్లబ్ సంయుక్తంగా బుధవారం క్యాన్సర్ అవగాహన కార్యక్రమాన్ని కళాశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విశాఖపట్నంలోని హెచ్సీజి హాస్పిటల్‌కు చెందిన ప్రముఖ రేడియేషన్ ఆంకాలజిస్ట్ శ్రీమతి ఇందిరా గుంటూరు హాజరయ్యారు. ఈ సందరరేగా ముఖ్య అతిథి విద్యార్థులకు క్యాన్సర్ గురించి స్పష్టమైన అవగాహన కల్పించారు. క్యాన్సర్ కారణాలు, లక్షణాలు, నివారణా చర్యలు ముందస్తు పరీక్షల ప్రాధాన్యతపై వివరించారు. జీవనశైలి మార్పులు, ఆరోగ్యకరమైన అలవాట్లు త్వరిత నిర్ధారణ ప్రాణాలను కాపాడగలవని తెలిపారు. ప్రిన్సిపాల్ డి.స్వాతి మనోజ్ కుమార్ మాట్లాడుతూ. విద్యార్థులు ఆరోగ్యంపై ద ృష్టి పెట్టాలని, ఇటువంటి అవగాహన కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని సూచించారు. ఈ కార్యక్రమానికి విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరై ప్రశ్నలు అడిగి చురుకుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి లయన్స్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ రాకేష్ , లయన్స్ క్లబ్ సభ్యులు, కళాశాల వైస్ ప్రిన్సిపల్ సి.హెచ్.వి మురళిధర్, కళాశాల ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రామ్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

భవిత స్కూల్‌లో దివ్యాంగుల దినోత్సవం వేడుకలు

విశాలాంధ్ర -రోలుగుంట: ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందరరేగా బుధవారం భవిత స్కూల్‌లో దివ్యాంగ పిల్లల కోసం ప్రత్యేకంగా రన్నింగ్, మ్యూజికల్ చైర్స్ వంటి వినోదాత్మక పోటీలను నిర్వహించారు. ప్రతిభ చూపిన పిల్లలందరికీ బహుమతులు అందజేయడంతో స్కూల్ ప్రాంగణం సందడిగా మారింది. పిల్లల ఉత్సాహం, వారి తల్లిదండ్రుల ఆనందం కార్యక్రమానికి మరింత ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల విద్యాశాఖ అధికారులు జగ్గారావు, జాన్ ప్రసాద్ పాల్గొన్నారు. అలాగే మండల విద్యాశాఖ సిబ్బంది, స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్ రాజా, స్కూల్ ఉపాధ్యాయులు శ్రావణి, నిహారిక తదితరులు హాజరయ్యారు. ఎంఈఓ జగ్గారావు మాట్లాడుతూ.. దివ్యాంగ పిల్లలు తమ ప్రతిభను వెలికి తీసుకునేందుకు ప్రభుత్వం అందిస్తున్న పథకాలు, సదుపాయాలను పూర్తిగా వినియోగించుకోవాలని సూచించారు. విద్య, క్రీడలు, నైపుణ్యాల అభివృద్ధి ద్వారా దివ్యాంగ పిల్లలు కూడా సమాజంలో అత్యుత్తమ స్థానాలు సంపాదించగలరని అన్నారు. అలాగే పిల్లల తల్లిదండ్రులు తమ భావాలను వ్యక్తం చేస్తూ, ఇలాంటి కార్యక్రమాలు పిల్లల ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని, భవిత స్కూల్ టీచర్లు చూపుతున్న శ్రద్ధ వల్ల పిల్లల్లో మంచి మార్పులు కనిపిస్తున్నాయని పేర్కొన్నారు. దివ్యాంగుల దినోత్సవం వంటి ప్రత్యేక సందరాల్లో పిల్లలకు ప్రోత్సాహం కల్పించడమే కాకుండా, వారి ప్రతిభను వెలుగులోకి తీసుకురావడంలో ఇది కీలకమని వారు అభిప్రాయపడ్డారు.

ఘనంగా ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం...

విశాలాంధ్ర -చోడవరం: ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం చోడవరం దివ్యాంగుల సంఘ అధ్యక్షుడు దుగ్గిరాల రవికుమార్ అధ్యక్షతన దివ్యాంగుల దినోత్సవాన్ని స్థానిక అంబేద్కర్ భవన్లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన .సీనియర్ జడ్జి గౌరీశంకర్ రావు మాట్లాడుతూ దివ్యాంగుల ఆదరణ తీర్చి దిద్దడం, పరిపూర? జీవితాన్ని పొందేటట్టు చేయడం, ఉపాధి పొందేటట్టు చేయడం పూర్తిగా తల్లి తండ్రుల భాధ్యత అని తెలిపారు. కుటుంబం లోను సమాజం లో ను గౌరవ ప్రదంగా జీవించడం దివ్యాంగుల హక్కు అని, హక్కులు భాధ్యతలు తో పాటు విధులు నిర్వహించాలని, ... అప్పుడే భారత దేశం అభివ ృద్ధి చెందిన దేశంగా అవతరించి , ఉన్నతంగా వుంటామన్నారు. దివ్యాంగుల కేసుల సకాలంలో సత్వర న్యాయం జరిగే లా చూడడం జరుగుతుందని, మండల లీగల్ సర్వీస్ ద్వారా న్యాయ సలహాలు ఇవ్వడం జరుగుతుందని, ఎవరైనా దివ్యాంగుల సంఘం ద్వారా కేసు వేస్తే, ...న్యాయవాది చీపురుపల్లి సూర్యనారాయణ ఉచితంగా వారి తరపున న్యాయ సేవలు అందిస్తారని తెలియజేశారు. ఆక్టివిస్ట్.రమేష్ మాట్లాడుతూ దివ్యాంగులు అంటే చిన్న చూపు పోయి ఈర్ష్య పెరిగిందని, అన్ని స్థాయిల్లో హింస పెరిగిపోయింది అన్నారు. విశ్రాంత అధ్యాపకులు ఎన్.దేముడు మాట్లాడుతూ అంగవైకల్యం శరీరానికే గానీ మనసుకు, సంకల్పానికి కాదని ఆత్మ స్థైర్యం తో వుండాలి అని తెలిపారు. రవి కార్య దర్శి అనంత వందన సమర్పణ చేశారు. అనకాపల్లి జిల్లా కి పూర్తి స్థాయి ఏ.డి. నీ నియమించాలని, ..2016 దివ్యాంగుల చట్టం నిజమైన స్ఫూర్తి తో అమలు చెయ్యాలని, స్థానిక ఎన్నికల్లో పోటీ చేసే విధంగా రిజర్వేషన్లు అమలు చేయాలని, సోషియల్ ఇన్క్లూజన్, పెళ్లి ముఖ్యమైన విషయం గా కుటుంబం, సమాజం, అర్థం చేసుకోవాలని, ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో రిజర్వేషన్లు అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షుడు భూషణం, ఆర్క్ ప్రసాద్ పాల్గొన్నారు.

ఆలయాల హుండీ ఆదాయం లెక్కింపు



విశాలాంధ్ర -రావికమతం: రావికమతం మండలం కొత్తకోటలో కేశవ స్వామి, రాజలింగేశ్వర స్వామి ఆలయా లకు చెందిన హుండీ సుమారు రూ 45 వేలకు పైగా ఆదాయం వచ్చిందని దేవాదాయ ధర్మదాయ శాఖ నర్సీపట్నం డివిజన్ ఈఓ కీరణ్మయి తెలిపారు. బుధవారం ఆమె తెలిపిన వివరాలు మేరకు కొత్తకోట గ్రామంలో దేవాదాయ శాఖ అధీనంలో వున్న కేశవ స్వామి, రాజలింగేశ్వరస్వామి ఆలయాలలో కార్తీకమాసం సందరరేగా ఆలయం లో వివిధ కార్యక్రమాలు నిర్వహించమన్నా రు. భక్తులు హుండీలో కానుకుల రూపంలో రూ 45 వేల 170 లు ఆదాయం సమకూరిందన్నారు. గత ఏడాది రూ 37వేల 285 లు ఆదాయం రాగా ఈ ఏడాది మరో రూ 7 వేల 885లు అదనంగా వచ్చిందని ఈ ఓ కిరణ్మయి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నియోజకవర్గం మహిళ అధ్యక్షురాలు కోటనీలవేణి- గోవిందరావు, ఆలయ కమిటీ చైర్మన్ లు గుమ్ముడు గోవింద్, కోట నాగేశ్వరరావు, అర్చకులు విజయ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు....

స్పీకర్ చొరవ తో మాకవరపాలెం ప్రభుత్వ జూనియర్ కళాశాలకు పూర్వవైభవం

అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి సారించిన స్పీకర్ అయ్యన్నపాత్రుడు.. క్రీడా ప్రాంగణాలు, మౌలిక వసతుల కల్పనకు ఆదేశం

విశాలాంధ్ర-నర్సీపట్నం : మాకవరపాలెం ప్రభుత్వ జూనియర్ కళాశాల అభివృద్ధికి ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు నడుం బిగించారు. గతంలో అక్టోబర్ 24వ తేదీన కళాశాలను సందర్శించిన ఆయన, కళాశాల పూర్వ వైభవానికి తన వంతుగా రూ. ఒక లక్ష విరాళం ప్రకటించడంతో పాటు, రూ. 40 లక్షల నిధుల సమీకరణకు హామీ ఇచ్చిన విషయం విదితమే. ఈ క్రమంలో దాతలు ముందుకు రావడంతో, సేకరించిన విరాళాలతో కళాశాల అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ఈ నేపథ్యంలో బుధవారం ఆయన మరోసారి కళాశాలను స్వయంగా సందర్శించి, అక్కడ నెలకొన్న సమస్యలను పరిశీలించారు. కళాశాలను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దేందుకు పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఇందులో భాగంగా నూతన గేటు నిర్మాణం, పటిష్టమైన ప్రహరీ గోడ, శిథిలమైన పాత భవనాల తొలగింపు , కళాశాల భవనాలకు రంగులు వేయడం వంటి పనులు చేపట్టాలని సూచించారు. విద్యార్థుల క్రీడా వికాసం కోసం షటిల్ కోర్టు, వాలీబాల్ కోర్టుల ఏర్పాటుతో పాటు కళాశాల గ్రౌండ్ ను బాగు చేయాలని అధికారులను ఆదేశించారు. ?అభివృద్ధి పనుల నాణ్యతలో ఎక్కడా రాజీ పడకూడదని, స్థానిక నాయకులు దగ్గరుండి పనులను పర్యవేక్షించాలని స్పీకర్ అయ్యన్నపాత్రుడు దిశానిర్దేశం చేశారు. అలాగే, అభివృద్ధి చేసిన కళాశాలను కాపాడుకునే బాధ్యత స్థానిక ప్రజలు కూడా తీసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, కళాశాల సిబ్బంది, మండల నాయకులు పాల్గొన్నారు.

జిల్లా కేంద్ర సహకార బ్యాంకులో జరిగిన అవినీతిపై 51 ఎంక్వయిరీ వెయ్యాలి

అనకాపల్లి వ్యవసాయదారుల సంఘం ఉపాధ్యక్షులు విల్లూరి పైడారావు డిమాండ్

విశాలాంధ్ర-అనకాపల్లి: విశాఖ జిల్లా కేంద్ర సహకార బ్యాంకులో 2019 నుండి 2025 నేటి వరకు జరిగిన అవినీతి ఆరోపణలపై 51 ఎంక్వయిరీ వెయ్యాలని కూటమి ప్రభుత్వాన్ని అనకాపల్లి వ్యవసాయదారుల సంఘం ఉపాధ్యక్షులు విల్లూరి పైడారావు కోరారు. జిల్లా కేంద్ర సహకార బ్యాంకులో అవినీతి ఆరోపణలపైగతంలో ఫిర్యాదు చేయగాడిప్యూటీ రిజిస్ట్రర్. గోవిందరావు ను డిసిసిబి ఎంక్వయిరీ ఆఫీసరు వేశారని అతను 2018 వరకు జరిగిన అవినీతి ఆరోపణలుపై348 పేజీలు ఎంక్వయిరీ రిపోర్టు సహకార సంఘాల రిజిస్టార్ కి సమర్పించడం జరిగిందని అయినా ఆ రిపోర్టుపై ఇప్పటికీఎటువంటి చర్యలు తీసుకోలేదని విల్లూరి పైడారావు ఆశ్చర్య వ్యక్తపరిచారు. 2019 నుండి 2024 ఐదు సంవత్సరాలువైసిపి ప్రభుత్వం లో నామినేటెడ్ చైర్మన్ లను వేయడం జరిగిందని ఆ కాలంలో చైర్మన్లను అడ్డుపెట్టుకొని వారి సహకారంతో బ్యాంకులో సీఈఓ అవినీతి చేశారని దానిపై ప్రజాసంఘాలు , తెలుగుదేశం నాయకులు, వ్యవసాయదారుల సంఘాలు గత ప్రభుత్వంపై కలెక్టర్లకు ఎన్ని ఫిర్యాదులు చేసిన ఇప్పటివరకు సీఈఓ పైఎటువంటి చర్యలు తీసుకోలేదని పైడారావు అన్నారు . ఈ ప్రభుత్వంలో కూడా సీఈవో ఒక మంత్రి అండదండలతో తన ఇష్టానుసారం బ్యాంకు ను నడుపుతున్నారని గతంలో ఎప్పుడూ లేనివిధంగా ప్రమోషన్ దగ్గర కూడా కోటి రూపాయల వరకుడబ్బులు వసూలు చేశారని జిల్లా కేంద్ర సహకార బ్యాంకు నామినేటెడుచైర్మన్ , సీఈఓ లు అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న దానిపై కూడా ప్రభుత్వంలో ఎటువంటి స్పందన రాకపోవడం లోగుట్టు పెరిమాలు కు ఎరుక అన్నచందంగా ఉందని పైడారావు ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం నామినేట్ చేసిన చైర్మన్ ను అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న సీఈఓ ను తప్పించి నిజాయితీ గల అధికారి చేత 51 ఎంక్వయిరీ చేయించి జిల్లా కేంద్ర సహకార బ్యాంకు రైతుల ఆస్తులనును కాపాడవలసిందిగా విల్లూరి పైడారావు కోరారు.

కోర్టు నుండి పారిపోయిన నిండితుడికి శిక్ష ఖరారు...



విశాలాంధ్ర-చోడవరం : చోడవరం పోలీస్ స్టేషన్ లో 224 ఐపిసి చట్టం ప్రకారం నమోదు అయిన క్రైమ్ నెంబర్ 312/2018, సి.సి.నెం.91/2019 -(అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు) లో నిందితుడు చీడికాడ మండలం అర్జునగిరి గ్రామానికి చెందిన బూరే చిలుకు కోర్టు నుండి పారిపోయిన నేరానికి గాను రెండు నెలల జైలు శిక్షతో పాటు రెండు వేల రూపాయలు జరిమానా విధిస్తూ న్యాయమూర్తి బి సూర్య కళ బుధవారం తీర్పునిచ్చారు. దీనిపై స్టేషన్ హౌస్ అధికారి తెలిపిన కేసు వివరాలు ఇలా ఉన్నాయి. 2018 డిసెంబర్ 4న ఫిర్యాదుదారు చోడవరం ఏ.జె.ఎఫ్.సీ.ఎం కోర్టు, ఫీల్డ్ అసిస్టెంట్ రుద్రరాజు వంశి వర్మ ఈ.పి. నెం.66/2012 , ఓ.ఎస్.నెం. 159/2018 ప్రకారం న్యాయస్థానం జారీ చేసిన అరెస్టు వారంట్‌ను అమలు చేయటానికి అర్జునగిరి గ్రామానికి వెళ్లి, నిందితుడు బూరే చిలుకుని అదుపులోకి తీసుకుని కోర్టులో హాజరు పరిచారు.కోర్టు ప్రక్రియ సమయంలో, డిక్రీ హోల్డర్‌తో రాజీ చేసుకుంటానని నిందితుడు కోర్టుకు తెలిపినందున, కోర్టు ఆదేశాల మేరకు చర్చల కోసం నిందితుడిని కోర్టు హాల్ బయటకు తీసుకెళ్లి కూర్చోమని చెప్పాడు. ఈ సమయంలో అవకాశాన్ని వినియోగించుకుని, నిందితుడు అధికారిక అదుపు నుండి పారిపోయాడు. దీనిపై ఫిర్యాదు నమోదు చేసి ఐపీసీ సెక్షన్ 224 కింద కేసు దర్యాప్తు జరిపారు. ఏ.పి.పి. పి.హరిప్రియ సమగ్ర విచారణ అనంతరం గౌరవ న్యాయస్థానం నిందితుడిని దోషిగా తేల్చి శిక్ష విధించడం జరిగిందని తెలియ జేశారు.

46 లేగదూడల ప్రదర్శన



విశాలాంధ్ర -రోలుగుంట: రోలుగుంట మండలం జె.నాయుడుపాలెంలో జిల్లా పశుగణాభివ ృద్ధి సంస్థ సహకారంతో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో లేగదూడల ప్రదర్శన బుధవారం నిర్వహించారు. పశువైద్యాధికారి డా.నూకేశ్వరరావు పర్యవేక్షణలో గోపాలమిత్ర సన్యాసినాయుడు, సచివాలయం అసిస్టెంట్ జగదేశ్వరీల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమాన్ని జిల్లా పశు గణాభివ ృద్ధి సంస్థ ఈఓ డా.సబ్బా శ్రీనివాసరావు, సహాయ సంచాలకులు డా.పుష్ప, నోడల్ ఆఫీసర్ డా.సౌజన్య, సర్పంచ్ వెంకట రమణ ప్రారంభించారు. ఆడపిల్లలు పుట్టించే లింగ నిర్ధారిత వీర్యనాళికల వినియోగంపై పాడిరైతులకు అవగాహన కల్పించే ఉద్దేశంతో జెర్సీ, హెచ్ఎఫ్, ముర్రా, పుంగనూరు, ఒంగోలు, గిర్ వంటి 46 లేగదూడలను ప్రదర్శించారు. వీటిలో లింగ నిర్ధారిత వీర్యంతో పుట్టిన రెండు దూడలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. న్యాయనిరే?తలు డా.దమయంతి, డా.బాలతేజ మూడు ఉత్తమ దూడలను ఎంపిక చేశారు. మొదటి బహుమతిగా కిల్లాడ మాలినాయుడు యొక్క లింగ నిర్ధారిత వీర్యంతో పుట్టిన హెచ్ఎఫ్ పెయ్య, రెండో బహుమతిగా కిల్లాడ దేముదు యొక్క ముర్రా జాతి పెయ్య, మూడో బహుమతిగా పోలిరెడ్డి కొండబాబు జెర్సీ దూడ ఎంపికయ్యాయి. డా.బాలతేజ లేగదూడల పెంపకం, యాజమాన్యంపై అవగాహన కల్పించగా, క ృత్రిమ గర్భధారణలో ఆడపిల్లలు పుట్టించే సాంకేతికతపై డా.దమయంతి వివరించారు. పాల్గొన్న అన్ని దూడలకు బలవర్ధక మందులు, నట్టల నివారణ మందులు, మినరల్ మిక్సర్ ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమానికి శివ, వల్లిక, రాజు, శ్రీను, అశ్విని, క ృష?, సత్తిబాబు, హారిక, ప్రసాద్, రమణ తదితరులు సహకరించగా, 34 మంది పాడిరైతులు పాల్గొన్నారు. ఈ సంవత్సరం జిల్లాలో 35 ప్రదర్శనలు నిర్వహించనున్నట్లు ఈఓ డా.శ్రీనివాసరావు తెలిపారు.

27 లీటర్ల నాటు సారా పట్టుకున్న చోడవరం ఎక్సైజ్ అధికారులు ....

విశాలాంధ్ర -చోడవరం: చోడవరం సర్కిల్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోనికె. కోటపాడు మండలం, కొత్త భూమి గ్రామానికి చెందిన దుంగ నాగరాజు నాటు సారా తయారుచేసి చుట్టుపక్కల గ్రామాలకు సరఫరా చేస్తున్నాడు అనే ముందస్తు సమాచారంతో స్టేషన్ సీఐ కె.వి.పాపు నాయుడు ఆధ్వర్యంలో బుధవారం దాడులు చేసి, 27 లీటర్ల నాటుసారా, నల్లబెల్లం పట్టుకున్నట్లు తెలిపారు. ఈ మేరకు ఎక్సైజ్ అధికారులు అందజేసిన వివరాలు ప్రకారం కొత్త భూమి గ్రామంలో దుంగ నాగరాజు నివాస ప్రాంతాలను చెక్ చేయగా, వారి ఇంట్లో నాటు సారా అమ్ముతున్ననటువంటి దుంగ భవాని 27 లీటర్ల నాటు సారాయితో పట్టుబడిందన్నారు. దుంగ నాగరాజు ఇంట్లో 13.5 కేజీల బెల్లం మరియు 15కేజీల అమ్మోనియా పట్టుబడిందని, నాటు సారాయి బెల్లము అమోనియా తో పట్టుబడిన భవానిని ప్రశ్నించగా గ్రామ శివారు ప్రాంతాల్లో,... దొంగ నాగరాజు సారా తయారు చేస్తుంటాడని, నాటు సారా తయారీకి బెల్లం, అమ్మోనియా ఉపయోగించి తయారుచేసి, అక్కడినుండి వివిధ గ్రామాలకు సరఫరా చేస్తుంటారని తెలియజేసిం దన్నారు. పట్టుబడిన వ్యక్తిపైన కేసు నమోదు చేసి రిమాండ్ కొరకు చోడవరం కోర్టు మేజిస్ట్రేట్ ముందు హాజరు పరిచామన్నారు. ఈకేసులో ఉన్న దుంగ నాగరాజు పరారీలో ఉన్నాడని, కేసు ప్రస్తుతం ఇన్వెస్టిగేషన్లో ఉందని,.... ఈ కేసులో బెల్లం సప్లై దారుడు అమ్మోనియ సప్లైదారులపైన కేసులు పెట్టి జైలుకు పంపిస్తామన్నారు. ఈ దాడుల్లో సీఐ వెంట ఎస్సైలు హనుమంతు, శేఖరం, సిబ్బంది పాల్గొన్నారు.

ఎమ్ఎస్ఎంఈ శిక్షణ తరగతుల విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ



విశాలాంధ్ర -సబ్బవరం: మండలంలోని ఆసకపల్లి కాలనీలో సామాజిక భవనం నందు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ సహకారంతో త్రెడ్జ్ ఐటి ప్రైవేట్ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో వరల్డ్ బ్యాంక్ సౌజన్యంతో, అనకాపల్లి జిల్లా ఎంఎస్ఎంఈ కన్వీనర్ వి. విజయ్ కుమార్ పర్యవేక్షణలో బుధవారం సబ్బవరం యూనియన్ బ్యాంక్ మేనేజర్ డి. రాజేష్ చేతుల మీదుగా శిక్షణ తరగతులు మెంబర్స్ కు (విద్యార్థులకు) బుక్స్ పంపిణీ చేశారు. ఈ సందరరేగా విజయ్ కుమార్ మాట్లాడుతూ గత నెల నవంబర్ 11 వ తేదీ నుండి డిసెంబర్ 9 వ తేదీ వరకు 30 మంది ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. అలాగే నాలుగువ బ్యాచ్ కొరకు డిసెంబర్ మూడు నాలుగు వారాలలో రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభం కానుంది.ఈ ట్రైనింగ్ ప్రోగ్రామ్ 20 రోజులపాటు ఉదయం 9:30 నుండి మధ్యాహ్నం 2:30 వరకు ఉంటుంది ట్రైనింగ్ పూర్తి చేసుకున్న వారికి ఎంఎస్ఎమ్ఈ సర్టిఫికెట్ అండ్ ఉద్యం రిజిస్ట్రేషన్, పెన్స్, బుక్స్ ఉచితంగా ఇవ్వబడతాయి. విశాఖపట్నం మరియు అనకాపల్లి జిల్లా లో గల అన్ని మండలము లో నున్న 18 సం నుండి 40 సం, లు కలిగిన స్త్రీలు మరియు పురుషులు మీ పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు.

చికిత్స పొందుతూ మామిడి వలస మాజీ సర్పంచ్ మృతి

విశాలాంధ్ర-రామభద్రపురం :చికిత్స పొందుతూ ఒక వ్యక్తి మృతి చెందాడని స్థానిక ఎస్సై వెలమల ప్రసాద్.ఆయన తెలిపిన వివరాలు ప్రకారం ఈ నెల 28న మామిడి వలస గ్రామానికి చెందిన మండల సన్యాసిరావు 58సం అతను బైక్ పై రాత్రి 8 గంటల సమయంలో స్వగ్రామం వెళుతుండగా భూసా యవలస జంక్షన్ వద్ద విజయనగరం నుంచి వడిస్సా వెళుతున్న కారు సన్యాసిరావును ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో సన్యాసిరావు తలకు తీవ్ర గాయం అయింది. గాయపడిన సన్యాసిరావునురమభద్ర పురం ఎన్అర్ ఐ ఆసుపత్రిలో జాయిన్ చేసినారు. అక్కడ డాక్టర్లు ప్రాథమిక వైద్యం చేసి మరింత మెరుగైన వైద్యం కొరకు విజయనగరము ఒక ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. ఐదు రోజుల అనంతరంఅక్కడ చికిత్స పొందుతూ బుధవారం ఉదయం మ ృతి చెందాడని ఎస్ఐ తెలిపారు.

గ్రామ రెవెన్యూ అధికారుల నూతన కార్యవర్గం ఏక గ్రీవ ఎన్నిక....

విశాలాంధ్ర-రావికమతం: గ్రామ రెవెన్యూ అధికారుల (విఆర్ఓ) సమావేశం బుధవారం మండల కేంద్రంలో జరిగింది. ఈ సందరరేగా గ్రామ రెవెన్యూ అధికారులు అంతా కలిసి ఏకగ్రీవంగా నూతన కార్యవర్గాన్ని ఎంపిక చేసుకున్నా రు. సంఘం అధ్యక్షులుగా ఆసరి శ్రీనివాస రావు, ఉపాధ్యక్షులుగా ఎల్.సాంబ మూర్తి, కార్యదర్శిగా బి నాగరాజు, సహాయ కార్యదర్శిగా టీ.కమలమ్మ కోశాధికారిగా జి.గణేష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ ఎన్నికల నిర్వహణలో మండలానికి చెందిన సుమారు 17 మంది గ్రామ పరిపాలన అధికారులు పాల్గొన్నారు. నూతన కార్యవర్గాన్ని తహ సిల్దారు అంబేద్కర్,డిప్యూటీ తహ సిల్దార్ అప్పలనాయుడు, ఆర్ఐలు ఇతర సిబ్బంది అభినందించారు.

ఆక్రమణకు గురైన ప్రభుత్వ స్థలాన్ని స్వాధీనం చేసుకోవాలి

విశాలాంధ్ర-పాయకరావుపేట: మండలంలోని వెంకట నగరం శివారు రాజానగరం గ్రామంలో ఆక్రమణకు గురైన ప్రభుత్వ స్థలాన్ని స్వాధీనం చేసుకోవాలని ఆ గ్రామానికి చెందిన పిరాధి శ్రీను, గరికిన శ్రీను, గరికిన గోవిందు పార గాలి బాబు, గరికిన సూరిబాబు తదితరులు తహసిల్దార్ మహేశ్వరరావుకు వినతి పత్రం అందజేశారు. ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించుకొని ఇల్లు నిర్మించుకుంటూ అడిగిన వారిపై దౌర్జన్యం చేస్తున్నారని తహసిల్దార్ కు వివరించారు.